మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 178 | 26 మంగళవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు


## కోటి మంది మహిళను
# కోటీశ్వరులను చేస్తాం

- ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- వర్చువల్ గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి




02



## ముఖ్యమంత్రితో పలువురు భేటీ

**హైదరాబాద్,మే25 నేషనలిస్ట్ వాయిస్**

సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు కలిశారు. ఇటీవల ఎంపికైన వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వైస్ చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను వారు ప్రస్తావించారు. వీరితో మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు.

## పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

**న్యూఢిల్లీ,మే25 నేషనలిస్ట్ వాయిస్**



ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళల కెప్టెటన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హర్మన్‌ప్రీత్ పద్మ శ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు. మిగతా 2లో

## ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

అప్రమత్తం అయిన కేంద్ర ప్రభుత్వం

అధికారులతో సమీక్షించిన జెపి నడ్డా




02

### సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

### ఇందిరమ్మ ఇళ్లు ఉంటున్న వారిని అడిగితే తెలుస్తుంది

**హైదరాబాద్,మే25 నేషనలిస్ట్ వాయిస్**



సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేటీఆర్ కు మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు.

మిగతా 2లో

02

## కెటిఆర్ సవాల్‌కు మంత్రి పొంగులేటి ప్రతిసవాల్



### తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలలో పూర్తి ప్రాధాన్యత


### పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం

### రెండు రాష్టాల్ర త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు

### మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

02

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



### తమిళ నాడులోనూ రైతుల రుణమాఫీ

### కోఆపరేటివ్ బ్యాంకు రుణాల మాఫీ ప్రకటన

02

## 50వేల వరకు రుణమాఫీ



## బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

- ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం
- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్


02

## బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

### అలాగే జంతు బలులు కూడా నిషిద్ధం

### అధికారులను ఆదేశించిన యూపి సిఎం యోగి

**లక్నో,మే25 నేషనలిస్ట్ వాయిస్**



దేశవ్యాప్తంగా బక్రీద్ వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమతించ బోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లఖ్‌నవూలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు కేవలం మసీదులు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. మిగతా 2లో

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

### పలువరికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి

### కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు

02

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

### ఎవిర లాభంకోసం ధరలు పెంచుతున్నారు

### కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జన ఖర్గే

**న్యూఢిల్లీ,మే25 నేషనలిస్ట్ వాయిస్**



శంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. మిగతా 2లో

# ముస్లింలు పెద్దలు జంతువుల కుర్బానీకి దూరంగా ఉండాలని సాధ్యం అయినంత వరకు చిన్న జంతువు లను కర్బాని చేయాలన్నారు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 25**

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ నబీ, మాజీ అధ్యక్షుడు ఎండి సత్తార్ మాట్లాడుతూ, దేశంలోని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముస్లింలు పెద్దలు జంతువులను కుర్బానీకి దూరంగా ఉండాలని, సాధ్యమైనంత వరకు చిన్న జంతువులను కుర్బానీ చేయాలని సూచించారు.అలాగే దేశంలోని వివిధ ముస్లిం నాయకులు, ఉలేమాలు (మత పెద్దలు) కూడా ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతున్నారని తెలిపారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆవులు మరియు ఇతర పశువుల విక్రయాన్ని సాధ్యమైనంత వరకు నివారించాలని అన్నారు. సిరిసిల్ల ఈద్గాహ్ లో నిర్వహించనున్న బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) నమాజ్ సమయాలను కూడా ప్రకటించారు. నిర్ణయించిన సమయానికి హాజరై, క్రమశిక్షణతో నమాజ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సోహెల్, మాజీ మజీద్ కమిటీ అధ్యక్షులు, షేక్ యూసుఫ్, ముస్తఫా, గౌరవ అధ్యక్షులు సయ్యద్ సమ్మద్, కమిటీ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ రఫీ మహమ్మద్ మునీర్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫయాజ్, ఎండి చాంద్ పాషా, మహమ్మద్ అహ్మద్, షేక్ బాబు, పాషా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మహేందర్ రెడ్డి

**వెల్గటూర్ మే25 ( నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు.ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని, అలాగే సామాజిక సేవా భావాలు అలవడతాయని తెలిపారు. ఈ పోటీలు నేటి నుంచి మూడు రోజుల పాటు గ్రామంలో అట్టహాసంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి , రెండో స్థానంలో నిలిచిన విజేతలకు 5000,3000 బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు,వార్డు సభ్యులు, శ్యామల, స్వప్న, రమేష్, రవి, రాయమల్లు, బక్కయ్య, యాదగిరి,మాజీ సర్పంచ్ రాజేశం,మాజీ ఉప సర్పంచ్ భూమయ్య,గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై వివక్ష ఇంకా ఎంతకాలం..?

**పెద్దపల్లి జిల్లా: 25 మే నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పురాతన కాలం నుండి నేటి వరకు దళితులు అనేక రకాల అవమానాలు, వివక్షలు, అణచివేతలు ఎదుర్కొంటూనే ఉన్నారని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గుడికి దూరం, బడికి దూరం, గ్రామాల్లో అంటరానితనం, నీళ్లు తాగడానికి హక్కు లేకపోవడం, సమానంగా కూర్చోనివ్వకపోవడం, గుడుల ప్రవేశం నిరాకరించడం వంటి అమానుష ఘటనలు శతాబ్దాలుగా కొనసాగాయని పేర్కొంటున్నారు.వర్ణవ్యవస్థ పేరుతో మనుషులను విభజించి, ఒక వర్గాన్ని ఉన్నతంగా మరో వర్గాన్ని తక్కువగా చూపించే భావజాలం సమాజంలో తీవ్ర అన్యాయాలకు కారణమైందని సామాజిక వేత్తలు పేర్కొంటున్నారు. “తల నుండి ఒకడు పుట్టాడు, భుజాల నుండి ఒకడు పుట్టాడు, కడుపు నుండి ఒకడు పుట్టాడు, కాళ్ల నుండి మరొకడు పుట్టాడు” అనే వాదనలతో మనిషిని జన్మ ఆధారంగా విభజించడం మానవత్వానికి వ్యతిరేకమని విమర్శిస్తున్నారు.ఏ పురాణం తీసుకున్నా దళితులను అణగదొక్కడం, కించపరచడం, అవమానించడం వంటి భావజాలం కనిపిస్తోందని, కానీ దళితులను గౌరవించిన ఉదాహరణలు చాలా అరుదుగా కనిపిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. దళితులకు చదువుకునే హక్కు లేదని, వేదాలు చదివితే నాలుక కోయాలనే, వింటే చెవుల్లో సీసం పోయాలనే అమానుష ఆలోచనలు చరిత్రలో ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. “మూతికి ముంత, ముడ్డికి చీపురు, ముఖానికి మసి, చేతికి గంట” వంటి అవమానకర ఆచారాలతో దళితులను మనుషులుగా కాకుండా చూడటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూర్చునే హక్కు, మాట్లాడే హక్కు, ఆస్తి సంపాదించే హక్కు, విద్య పొందే హక్కు కూడా నిరాకరించబడిన రోజులు ఈ దేశ చరిత్రలో ఉన్నాయని తెలిపారు. కొన్ని పాత సామాజిక ఆచారాలలో దళిత మహిళలు, కుటుంబాలను అవమానించే విధానాలు కొనసాగించబడినట్లు చరిత్రలో పేర్కొనబడిందని, అలాంటి అమానుష భావజాలాన్ని మళ్లీ భవిష్యత్ తరాలకు అందించాలా..? అని సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. “దళితుడు పెళ్లి చేసుకుంటే మూడు రాత్రులు

మొదటిపేజీ తరువాయి

# కెటిఆర్ సవాల్‌కు మంత్రి పొంగులేటి ప్రతిసవాల్

ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుంది కేటీఆర్ అంటూ సవాల్ చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందన్నారు. జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం. రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న డ్రామారావు గారు... అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలంతా.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సున్నా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదు! రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగకూడదు. సవాల్‌కు సిద్ధమేనా కేటీఆర్ అని అన్నారు.

# త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే25 నేషనలిస్ట్ వాయిస్**

నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రాల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటీ అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖ సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జి. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసనగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖ కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనకారిగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానాలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జరిగాయని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# 50వేల వరకు రుణమాఫీ

**చెన్నై,మే25 నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రైతులకు ఉపశమనం కలిగించే కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు కోఆపరేటివ్ బ్యాంక్ నుంచి తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్టు సోమవారంనాడు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ప్రకారం రూ.50,000 వరరూ పంట రుణాలు తీసుకున్న సన్నకారు రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తారు. రూ.50 వేలకు పైబడి తీసుకున్న రుణాలకు 50 శాతం మాఫీని ప్రకటించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమీపంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం 2025 మే 1 నుండి 2026 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో సహకార బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు మాత్రమే తాజా రుణమాఫీ వర్తిస్తుంది. ప్రభుత్వ నిర్ణయంతో 14.22 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని, రాష్ట్ర ఖజానాపై రూ.2,044 కోట్ల భారం పడుతుందని విజయ్ తెలిపారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రతిపాదిత మేకేదాటు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ ఏవిధంగా స్పందించాలనే దానిపై కూడా ముఖ్యమంత్రి విజయ్ ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు. కర్ణాటక ప్రతిపాదనను తమిళనాడు వ్యతిరేకిస్తూ వస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రాలకు రావాల్సిన జలాలపై ప్రభావం పడుతుందని, రైతులకు నష్టం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వ వాదనగా ఉంది. కర్ణాటకలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల భూమిపూజ జరగడం, ఈ వివాదంపై లీగల్ స్టాటస్‌ను విజయ్ సమావేశంలో అధికారులు సమీక్షించారు. కోర్టు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుని సమగ్ర సంప్రదింపుల అనంతరం తీసుకోవాల్సిన లీగల్ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మంత్రి ఎన్.ఆనంద్, ఆధవ్ ఆర్జున, ఆర్.నిర్మల్‌కుమార్, అడ్వకేట్ జనరల్ విజయ్ నారాయణ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు అమలు చేయాలని యోగి ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువులను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అల్లర్లకు ప్రేరేపించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈద్గాహ్‌ల వద్ద పోలీస్ బలగాలు మోహరించాలని, సున్నితమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌లతో నిఘా చేపట్టాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

**హైదరాబాద్,మే25 నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

**న్యూఢిల్లీ,మే25 నేషనలిస్ట్ వాయిస్**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

నిరుడు సొంతగడ్డపై భారత జట్టుకు వన్డే ప్రపంచకప్ కట్టబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. 48 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీమిండియాను విశ్వవిజేతగా నిలిపింది. దిగ్గజ కెప్టెన్లు డయానా ఎడుల్జి, శాంత రామస్వామి, అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్ వంటి వాళ్లకు సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకున్న కౌర్‌ను భారత ప్రభుత్వం పద్మ శ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం సంప్రదాయ దుస్తుల్లో హాజరైన హర్మన్‌ప్రీత్ ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకుంది. నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన భారత జట్టు తొలిసారి జగజ్జేతగా అవతరించింది.

మొదటిపేజీ తరువాయి

# ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

**న్యూఢిల్లీ,మే25 నేషనలిస్ట్ వాయిస్**

ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. మే 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

మొదటిపేజీ తరువాయి

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

**హైదరాబాద్,మే25 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు.

మొదటిపేజీ తరువాయి

# పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి.

# తలరాతను మార్చే చేతిరాత...

## -కాలిగ్రఫీ వైపు విద్యార్థుల పరుగులు-కాలిగ్రఫీ వల్ల ఎన్నో ఉపయోగాలు -నిపుణురాలు కె.హిమబిందు

**భద్రాద్రి కొత్తగూడెం, మే25(నేషనలిస్ట్ వాయిస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కూలీలైన్ ప్రాంత నివాసి అయిన కె.హిమబిందు చిన్ననాటి నుండి కాలిగ్రఫీ పట్ల ఆసక్తి ఏర్పరచుకొని తమ గమ్యం వైపు అడుగులు వేస్తూ కాలిగ్రఫీలో హైదరాబాద్ లోని ప్రముఖ విద్యా సంస్థలో కాలిగ్రఫీ పట్టా అందుకుంది. దీంతో జిల్లాలోని కూలీ లైన్ నివాసంలో నికోలస్ కాలిగ్రఫీ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించి ఎంతోమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఈ యొక్క కాలిగ్రఫీని అభ్యసింప చేస్తున్న హిమబిందు పలువురి మన్ననలను పొందుతుంది. ఈ సందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కాలిగ్రఫీ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. మన తలరాతను మార్చేది కేవలం చేతిరాతయని స్పష్టం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో వారి లక్ష్యాలను చేరుకోవాలన్న నెరవేర్చుకోవాలన్నా చేతిరాత ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని చెప్పారు. పేద విద్యార్థులకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా కాలిగ్రఫీని నేర్పిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తును చక్కదిద్దుకునే అవకాశాన్ని కాలిగ్రఫీ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో కాలిగ్రఫీ వల్ల పలు ప్రయోజనాలు ఉండనున్నాయని అందులో భాగంగా వేసవి శిబిరాలను ఏర్పాటు చేసి తద్వారా సుమారు 20 మంది విద్యార్థులను ఒక జట్టుగా ఏర్పాటు చేసి వారికి ఈ కాలిగ్రఫీలో శిక్షణ ఇస్తూ వారి యొక్క మానసిక స్థితిని మెరుగుపరచుకుంటూ పలు ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు. సాధన వల్ల అందమైన స్పష్టమైన చేతిరాత వస్తుందన్నారు. అంతేకాకుండా ఏకాగ్రత సైతం పెరుగుతుందన్నారు. అక్షరాలను జాగ్రత్తగా రాయడం వల్ల దృష్టి ఏకాగ్రత మెరుగవుతుందని చెప్పారు.మనసుకు ప్రశాంతత లభిస్తుందనినెమ్మదిగా కళాత్మకంగా రాయడం ఒత్తిడిని తగ్గిస్తుందని వివరించారు. సృజనాత్మకతను కూడా పెంచుతుందన్నారు.కొత్త అక్షర శైలులు ఆకృతి మంచి ఆలోచనలను పెంచుతాయని చెప్పారు.సహనాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. చేతి కదలికలలో నైపుణ్యం మెరుగవుతుందని సమన్వయం బలపడుతుందని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. అందమైన రాతను చూసి ఆనందం నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. అలంకరణ కళలో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆహ్వాన పత్రాలు గ్రీటింగ్ కార్డులు పోస్టర్లు కళాకృతుల్లో కాలిగ్రఫీ ఉపయోగం తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు:8008693494ను సంప్రదించాలని హిమబిందు పేర్కొన్నారు.

# ప్రజావాణిలో దళిత సమస్యలపై వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం,మే25(నేషనలిస్ట్ వాయిస్):**

దళిత సమస్యలపై భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన మిత్రబృందంతో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందించారు. భవిష్యత్తులో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఐదు లక్షల నిధులు కేటాయించాలని కోరారు.మరమ్మతులు జరుగుతున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కావలసిన అదనపు నిధులను కేటాయించి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది దానిని నియమ నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ కు బాధ్యతలను అప్పగించి అంబేద్కర్ కమిటీ హాల్ అభివృద్ధి కమిటీ సహకారంతో ప్రజాస్వామ్య పద్ధతిలో నడిపించాలని సూచించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాల ప్రాంగణాన్ని "అంబేద్కర్ సెంటర్"అని నామకరణం చేయాలని అందుకు మున్సిపల్ కార్పొరేషన్ లో తీర్మానం చేయించాలని పేర్కొన్నారు.అంబేద్కర్ విగ్రహాల ప్రాంగణాన్ని పరిరక్షిస్తూ ఆ విగ్రహాలను కనబడకుండా ఫ్లెక్సీలను ఫ్లెక్సీ హోర్డింగ్లను సర్కిల్ చుట్టూ ఫ్లెక్సీలను రాజకీయ పార్టీల జెండాలను పెట్టకుండా కఠినమైనటువంటి చర్యలను తీసుకోవాలన్నారు. సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం పైన పెద్ద లైటును ఏర్పాటు చేసి ఇదివరకు పనిచేసినట్లుగా కలర్స్ తో ఫౌంటెన్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో దళిత దళారులకు, దళిత నిరుద్యోగులకు ప్రమేయం లేకుండా చేసి నిజ నిర్ధారణతో పకడ్బందీగా చట్టాలను అమలుపరచాలని పేర్కొన్నారు. 1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా గిరిజనేతరులైన దళితులకు ఇతరులకు కూడా సమానమైన విద్య ఉద్యోగాలలో సమాన హక్కులు కల్పించాలని తెలిపారు.
దళితులకు మూడు ఎకరాల భూమిని కేటాయించడంతోపాటు దళితుల భూములు అన్యాక్రాంతం కాకుండా పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ వినతి పత్ర సమర్పణలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుంద్రు రఘునాథ్ బాబు, బొమ్మెర అశోక్, పృథ్వీరాజ్, సలిగంటి శ్రీను, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పొగాకు బుచ్చిబాబు తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టి కొంతమేర చేసి అనివార్య కారణాలతో నిలిపివేయడం జరిగిందని, నిర్మాణ గడువును పొడిగిస్తూ అనుమతి పత్రం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణంలోని ఒర్రెగడ్డ ప్రాంతానికి చెందిన బర్ల సుగుణ తన భర్తకు చెందిన ఆస్తిని ఆయన మరణానంతరం పెద్ద కుమారుడు తన పేరిట మార్పు చేసుకునేందుకు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ క్రమంలో ఆస్తి మార్పిడిపై విచారణ జరిపి తమను రక్షించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ కు చెందిన సల్లూరి పోశమ్మ తన భర్త పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆయన మరణించారని అట్టి ఇంటిని తనకు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన మద్దెల గట్టయ్య తనకు గుడిపేట శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు అయిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బొల్లం సుజాత తాను ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఎల్ 1 జాబితాలో ఉండి ఫేజ్ 1, 2 జాబితాలో పేరు రాలేదని, ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల



పట్టణంలోని జాఫర్ నగర్ కు చెందిన గెరిక దుర్గ తాము పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇండ్లలో లక్కీ డ్రా పద్ధతిన ఇల్లు వచ్చిందని, సర్వే చేసి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ బి తన భర్త చనిపోయాడని, పిల్లల పోషణ కొరకు తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 91 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ సేవల ధృవీకరణకు భౌతిక పత్రాలు అవసరం లేదు

## -ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన పత్రాలనే పరిశీలించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం, మే25(నేషనలిస్ట్ వాయిస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా వేగవంతంగా ప్రజలకు సులభతరంగా అందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదాయ కుల నివాస కుటుంబ సభ్యుల ధృవపత్రాలు ఇబీసీ ఓబీసీ తదితర సేవల ధృవీకరణ కోసం ఈ ఎస్ డి అభివృద్ధి చేసిన ఠూాం ఢ వీ=×ం ఎవతీఅటఅఘ్ఞఅశీఅ వీశీఎఅశ్రీవ ౼ాజూజూశ్రీఅఘ్ఞఅశీఅ అమలులో ఉన్నదని తెలిపారు. ఈ యాప్ ద్వారా సంబంధిత అధికారులు మీసేవ దరఖాస్తు వివరాలు, అప్లోడ్ చేసిన పత్రాలను ఆన్‌లైన్‌లో పరిశీలించి, అర్హత ఆధారంగా ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలు తీసుకునే విధానం అమల్లో ఉన్నదన్నారు.ఈ నేపథ్యంలో మీసేవ దరఖాస్తుల పరిశీలన కోసం ప్రజల నుండి ఎలాంటి భౌతిక పత్రాలను స్వీకరించరాదని స్పష్టం చేశారు. మండల గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు కూడా భౌతిక పత్రాలను కోరరాదని సి సి ఎల్ ఏ కార్యాలయం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు మీసేవ దరఖాస్తులకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన అనంతరం ఎలాంటి భౌతిక పత్రాలను అధికారులకు లేదా సిబ్బందికి అందజేయవద్దని సూచించారు. జిల్లా పరిపాలన ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన ఇబ్బందుల్లేని సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మీసేవ సేవలకు సంబంధించిన సమస్యలు ఎదురైనట్లయితే సంబంధిత మండల అధికారులను లేదా జిల్లా మీసేవ మేనేజర్లను సంప్రదించాలని సూచించారు.
ఇతర వివరాలకు కృష్ణమూర్తి--9133122022, రాకేష్--9000420792, డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు--7337340825 ను కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

# నిరుపేదలకు అండగా నిలిచిన ఎంఎస్ఆర్ ఫౌండేషన్...

## వికలాంగులకు, బాధిత కుటుంబాలకు భరోసా

## లయన్ డాక్టర్ ఎం. శశిధర్ రెడ్డి సేవా కార్యక్రమాలకు ప్రజల ప్రశంసలు

**తూప్రాన్, మే 25, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



సేవే పరమో ధర్మం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎంఎస్ఆర్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత లయన్ డాక్టర్ ఎం. శశిధర్ రెడ్డి సహకారంతో సోమవారం తూప్రాన్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు వినోద్‌కు వీల్ చైర్‌ను అందజేశారు. శారీరక ఇబ్బందులతో రోజువారీ జీవనం కూడా కష్టంగా మారిన వినోద్ పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, అవసరమైన వీల్ చైర్‌ను అందించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. వీల్ చైర్ అందుకున్న వినోద్ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనై, తమకు ఇది ఎంతో పెద్ద అండగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా తూప్రాన్‌కు చెందిన మహేష్ గౌడ్ వైద్య చికిత్స కోసం గత ఒక సంవత్సరంగా ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు. నిరంతర వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఫౌండేషన్ చేయూతనివ్వడం మానవత్వానికి నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ ఎం. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరమైన వారికి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ రెడ్డి, రమాదేవి, ఫౌండేషన్ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు కొనియాడారు.

# ఒరిజినల్ భూమి పత్రాలు పోగొట్టుకున్నారు: ఆచూకీ దొరికితే తెలపాలని విజ్ఞప్తి

**చేగుంట, మే 25 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

మెదక్ జిల్లా, చేగుంట మండలం, వెల్దుర్తి గ్రామానికి చెందిన కిష్టం గారి రంగయ్య (తండ్రి బాల నరసయ్య) చేగుంట మండల కేంద్రంలో తన భూమికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలు (ల్యాండ్ డాక్యుమెంట్స్) పోగొట్టుకున్నట్లు తెలిపారు. బాధితుడి వివరాల ప్రకారం.. ఆయన వెల్దుర్తి నుండి చేగుంటకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి వచ్చారు. చేగుంటలో దిగిన తర్వాత ఇక్కడి ఒక జిరాక్స్ సెంటర్‌కు వెళ్లి తన బ్యాగును పరిశీలించగా అందులో ఉండవలసిన ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినట్లు గుర్తించారు. ?పోగొట్టుకున్న పత్రం చేగుంట గ్రామంలోని ఎన్జీవోస్ కాలనీకి సంబంధించిన స్థలం డాక్యుమెంట్ అని, దాని ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్: 863/98 అని బాధితుడు రంగయ్య ఆవేదనతో తెలిపారు. కావున ప్రయాణికులు లేదా స్థానికులకు ఎవరికైనా ఈ నెంబర్ గల ఒరిజినల్ ల్యాండ్ డాక్యుమెంట్ లభించినట్లయితే, మానవతా దృక్పథంతో కింద పేర్కొన్న ఫోన్ నెంబర్లకు సంప్రదించి సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఫోన్ నెంబర్లు 9394571393, 9666950677, 9010360853.

# ఇంద్రమ్మ చీరలు మహిళలందరికీ ఇవ్వాలి

## -ఇందిరమ్మ చీరల ఆన్లైన్ డెమోలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మునిగడప పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం,మే25(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పథకం మొదటి విడత డ్వాక్రా గ్రూప్ మహిళలకే అనటం సరికాదని 18 నుండి 60 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు దాటిన వారందరికీ ఇచ్చే వారిని అదేవిధంగా ఇందిరమ్మ చీరలు కూడా అలాగే ఇవ్వాలని మహిళలందరూ డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చీరలు విడతల వారిగా కాకుండా అందరికీ ఒకేసారి ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. సిఓ ఉపేందర్ ఆర్ పి కవిత డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి-అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం,మే25(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ వేణు గోపాల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రజల నుండి వినతులు ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సామూహిక సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమ న్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు..**

పాల్వంచ శేఖర్ బంజరకు చెందిన చెరుకుపల్లి పద్మ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రేకుల గుడిసెలో తాను నివసిస్తున్నానని సొంత స్థలం ఉన్న ప్పటికీ ప్రజాపాలన కార్య క్రమం లో ఇందిరమ్మ ఇల్లు కోసం దర ఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు మంజూరు కాలేదని పేర్కొంటూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ములకలపల్లి గ్రామానికి చెందిన గాదె మోహన్ రెడ్డి సర్వే నంబర్ 119లో 2 ఎకరాలు 17 గుంటల భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకు న్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని దీంతో రైతుబంధు తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేక పోతు న్నానని తెలిపారు. త్వరితగతిన పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత విభాగానికి ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలానికి చెందిన మంగమ్మ ఆసరా పెన్షన్‌పై జీవనం సాగిస్తున్నానని ప్రజాపాలన సభలో గృహజ్యోతి పథకం కింద



ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంకా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని పేర్కొంటూ ఉచిత విద్యుత్ మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామానికి చెందిన రాములు సర్వే నంబర్లు 413, 425, 439, 638/1లో వ్యవసాయ భూమి ఉన్నదని, ఆ భూములకు వారసత్వ పట్టా పాస్ పుస్తకాల కోసం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలిపారు. తమ తండ్రి నుండి వారసత్వంగా సంక్ర మించిన భూములకు తమ పేర్లపై పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం దమ్మపేట తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి శ్రీరామ్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరు లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**




జిల్లాలోని చెన్నూరు లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఈసారి వరి పంట అంచనాలకు మించి అధిక దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయడం కోసం చర్యలు చేపడు తున్నా మని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిబం ధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు తీసుకురావడం ద్వారా కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. చెన్నూరు ప్రాంతం లో ధాన్యం నిల్వ కొరకు గోదాముల సౌకర్యం, హమాలీల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న లారీలకు 75 లారీలను అదనంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రాబోవు వారం రోజులలో రైతుల వద్ద నుండి ప్రతి గింజ కొనుగోలు చేసి ప్రభుత్వ నిర్దేశిత మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, రైతులు ఆలస్యం చేయకుండా వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు.

# రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

## -రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమ వారం చేపట్టిన మహిళ వారోత్స వాలలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ (సీతక్క), ఇతర మంత్రులు, ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకృత జిల్లా కార్యా లయాల భవన సముదాయంలో మహిళ సంఘాల సభ్యులు, మహిళ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధి తో పాటు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్స హించడం జరుగుతుందని, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసి బస్సులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి వ్యాపారాలను సైతం మహిళలు నిర్వహించేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, రిలయన్స్ వంటి పెట్రోల్ సంస్థల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక లబ్ధి జరిగేలా పెట్రోల్ బంకుల నిర్వహణకు చర్యలు చేపట్టడంతో పాటు ఆర్టీసి సంస్థకు అద్దె బస్సుల ఒప్పందంతో అదనపు ఆదాయం పొందేలా చర్యలు తీసు కోవడం జరుగుతుందని, మహి ళలను కోటీశ్వరులుగా మార్చేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాలను 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి దాదాపు 60 వేల 471 కోట్ల రూపాయలు అందించడం జరుగుతుందని, వడ్డీ లేని రుణ సదుపాయం ద్వారా స్వయం సహాయక సంఘాలకు 1 వేయి 390 కోట్ల రూపాయలు అందించి వ్యాపార అభివృద్ధికి దోహదపడటం జరుగు తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా మరింత రుణ సదుపాయం కలుగుతుందని, మరింత మందికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 8 వేల 500 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి, లారీలు, హమాలీల సమస్య లేకుండా రైతు సంక్షేమంలో భాగంగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాలకు భవిష్యత్తులో రైస్ మిల్లుల స్థాపన, నిర్వహణకు మహిళ సంఘాలను ప్రోత్స హించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాల అధి కారులు వారి జిల్లా పరిధిలో క్షేత్రస్థా యిలో పర్యవేక్షించి రైస్ మిల్లులు, గోదాముల ఏర్పాటుకు ప్రభుత్వ భూముల అనుకూలతను పరిశీలించి నివేదిక సమర్పించాలని తెలిపారు. మహిళా శక్తి సూపర్ బజార్ ల ఏర్పాటుకు ప్రభుత్వం కార్యచరణ రూపొంది స్తుందని, నిత్యవసర సరుకులు, అత్యవసరాలు అన్ని సూపర్ బజార్ లో అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను మహిళా సంఘాలకు నామమాత్రపు అద్దె ప్రాతిపదికన కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ సభ్యులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేత

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులను కమిటీ సభ్యులకు మొదటి విడతగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం జారీచేసే అక్రిడిటేషన్ కార్డులు వస్తాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిజాయితీగల వార్త సేకరణ జర్నలిస్టు ప్రధాన కర్తవ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల కమిటీ ఏర్పాటు

**గండీడ్ ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) మే 25**

గండీడ్ మండల పరిధిలోని వెన్నసైడ్ శివాలయంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు తన శివకుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సంఘం మండల కమిటీని ప్రకటించి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవాధ్యక్షులుగా పొగాకు శివ మల్లప్ప, మండల అధ్యక్షులుగా రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వజ్రపతి, కోశాధికారిగా భద్రేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ వీరశైవ సంప్రదాయంలో పవిత్ర గ్రంథంగా భావించే “సిద్ధాంత శిఖామణి” గ్రంథంలోని నియమాలను పాటిస్తూ, సమాజంలోని ప్రతి వ్యక్తిని గౌరవభావంతో చూడాలని సూచించారు. తమ ధర్మాన్ని గౌరవప్రదంగా తెలుసుకొని ఆచరించాలని సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన నాయకులు, సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 10వ మహాసభను జయప్రదం చేయాలి

**మెదక్ మే 25. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి :-**



ఈనెల 31వ తేదీన మెదక్ జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 10వ మహా సభను జయప్రదం చేయాలని మెదక్ జిల్లా ఉపకోశాధికారి బుద్ధి ఏశయ్య యాదవ్ మీడియాకు తెలిపారు. రోజున మెదక్ పట్టణంలోని అతిథి గృహంలో అయిన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన జరిగే మెదక్ జిల్లా అభినందన మహాసభకు ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రాష్ట్ర బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దరిపల్లి చంద్రం జిల్లా అధ్యక్షులు మన్నెకిషన్ రానున్నట్లు అయిన తెలియజేశారు. మా న్యాయమైన కోరికలు ఉపాధి హామీ కూలీలని మా వెల్ఫేర్ బోర్డు నుండి తొలగించాలని వారి సభ్యత్వంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెల్పర్ బోర్డుకు మా కార్మికుడిని చైర్మన్ నియమించాలని ఆయన అన్నారు. నిజమైన కార్మికులను గుర్తించి పది లక్షల వరకు పనిముట్లు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వారికి 5000 పెన్షన్ కల్పిస్తూ కార్మికుని కార్డును శాశ్వత కాలం ఇస్తూ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ అందజేయాలని మా ప్రధాన డిమాండ్ అని వెల్లడించారు. మెదక్ జిల్లా అభినందన మహాసభను కార్మిక సోదరులు విజయం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**

మహిళ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాలలో పోషకాహార అవగాహన, ఎగ్జిబిషన్ కార్యక్రమాలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచుకోవాలని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు, పోషకాహార వంటకాలు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం, జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి పాటించవలసిన జాగ్రత్త లను వివరించడం జరిగిందని తెలిపారు.



అనంతరం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ చేయించారు. తల్లితండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, అంగన్ వాడీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో మహిళల ఆరోగ్య చైతన్య సదస్సు

### పోషకాహారంపై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ ఉమెన్స్ వింగ్

### “మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది”

### - ఛైర్‌పర్సన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్

**తూప్రాన్, మే 25 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మహిళల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి పునాది అన్న సందేశంతో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళల ఆరోగ్య చైతన్య సదస్సు నిర్వహించారు. పోషకాహారం ప్రాధాన్యం, మహిళల ఆరోగ్య సంరక్షణ, బాలికల శారీరక అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మహిళల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసుమతి పేర్కొన్నారు. మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దగలరని తెలిపారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతల ఆరోగ్యం, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, రోజువారీ ఆహారపు అలవాట్లపై మహిళలకు వివరంగా సూచనలు చేశారు. మహిళలు తాము ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, వైద్య నిపుణులు, మెప్మా సీసీలు, ఐకెపి ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఛైర్‌పర్సన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్ “మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది” అని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా ఆర్థిక వారోత్సవాలు మహిళల్లో చైతన్యం తీసుకొస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా మహిళలు పరిసరాల పరిశుభ్రత, తడి -- పొడి చెత్త వేరు చేసే అలవాటుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. మహిళలు స్వయం సాధికారత సాధిస్తేనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు.దచివరగా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోషకాహారంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని నిర్వాహకులు కోరారు.



# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు అవసరమే

### -సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపులో జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సిఎస్ఆర్ ఏజేఎం మురళీధర్ రావు






**భద్రాద్రి కొత్తగూడెం,మే25(నేషనలిస్ట్ వాయిస్):**

పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని సింగరేణి జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సిఎస్ఆర్ ఏజేఎం మురళీధర్ రావు తెలిపారు. సోమవారం ప్రకాశం స్టేడియం నందు సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు, కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిఎం(పర్సనల్) ఏజేఎం మురళీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి సృజనాత్మకు శారీరక ధృడత్వానికి క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ఈ క్రీడలను ఎప్పుడు ఆడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న 350 మంది పిల్లలకు సర్టిఫికెట్ల తో పాటు స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ సెక్రటరి ఆర్.కేశవరావు, డివై.పిఎం స్పోర్ట్స్ మేనేజర్ హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఎ వరప్రసాద రావు, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడబలిజ 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**వాజేడు (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )మే 25**

వాజేడు సోమవారం ఏటూరునాగారం లో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపా అధ్యక్షుడు గార ఆనంద్ ఆధ్వర్యంలో 26 జెండ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రామన్నగూడెం రోడ్ నుండి వై జంక్షన్ వరకు ర్యాలీ ద్వారా వచ్చి వై జంక్షన్ లో జెండ ఆవిష్కరణ చేసి బి ఆర్ పంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్ర ఉపాఅధ్యక్షులు గార ఆనంద్ సభ అధ్యక్షులు గా మరియు వారు మాట్లాడుతూ ప్రభుత్వం మాకు ప్రభుత్వ పథకాలు మా కులకు కు అందించాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్ రాష్ట్ర సలహాదారు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గోదావరి సొసైటీ లు ఇందిరమ్మ ఇల్లు లు సబ్సిడీ లు గోదావరి ప్రాంతాల లో ఉన్న మా కులస్తుల కు గవర్నమెంట్ మా కులాలను గుర్తించాలి ప్రత్యేకక్యాంపులు ఏర్పాటుచేయాలనిత అన్నారురాష్ట్రఉపాఅధ్యక్షు లు గగ్గురిరమణయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్ రాష్ట్ర కోశాధికారి బోట రమణయ్య సలహాదార్లు గార పోషాలు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బొల్లె ఆదినారాయణ ములుగు జిల్లా అధ్యక్షుడు మహేశ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తోట ప్రశాంత్ మండల అధ్యక్షులు అంగాలా వీరన్న నాగార్జున రాంప్రసాద్ ఎర్రవుల ప్రేమ బొల్లె సునీల్ గగ్గురి ఖాదర్ బాబు ఆత్మ కమిటీ చైర్మన్ కర్ల అరుణ వఇ వైస్ ఎంపీపీ అల్లి కమల సూరిబాబు వఇ ఉప సర్పంచ్ లు సూర్యం సతీష్ గారు సొసైటీ డైరెక్టర్ లు కార్ల శ్రీను మేకలబోయిన సాంబశివరావు జిల్లా నాయకులు అధికార ప్రతినిధి కళల రాంబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ సురేశ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు






# అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం కుప్పలు

### -కొనుగోలు జాప్యంతో రైతన్న గుండెల్లో గుబులు-నాగులపల్లి ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం తడవడంతో రైతుల ఆవేదన

**తూప్రాన్, మే 25. నేషనలిస్ట్ వాయిస్:**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామంలో సోమవారం కురిసిన భారీ అకాల వర్షం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద రోడ్లపై నిల్వ ఉంచిన వరి ధాన్యం కుప్పలు పూర్తిగా వర్షం నీటిలో తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షం మరింత కష్టాలను తెచ్చిపెట్టింది.గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో వర్షపు నీరు నేరుగా ధాన్యం కుప్పలలోకి చేరింది. దీంతో ఇప్పటికే అప్పులు, పెట్టుబడుల భారంతో ఉన్న రైతన్నకు మరో దెబ్బ తగిలినట్లైంది. “ధాన్యం ఎప్పుడు కొంటారు..? మా కష్టానికి ధర దక్కుతుందా..?” అన్న ఆందోళన రైతుల ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. రైతుల ఆరోపణల ప్రకారం, గత కొన్ని రోజులుగా అధికారులు “లారీలు అందుబాటులో లేవు”, “హమాలీలు లేరు” అనే కారణాలతో ధాన్యం తరలింపును జాప్యం చేస్తున్నారు. ఇదే సమయంలో వాతావరణ శాఖ అకాల వర్షాలపై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తార్పులు, షెడ్లు, నీటి పారుదల వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి రైతులే నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరించే ప్రమాదం ఉండటంతో రైతుల్లో మరింత భయం నెలకొంది. ఒకవైపు పెట్టుబడులు, మరోవైపు ప్రకృతి విపత్తులు, ఇక అధికారుల నిర్లక్ష్యం రైతన్నను దిక్కుతోచని స్థితికి నెట్టేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి నాగులపల్లి ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని అత్యవసరంగా కొనుగోలు చేసి, రైతులకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే తడిసిన ధాన్యానికి ప్రత్యేకంగా మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



# విఓ ఏల సమస్యల పరిష్కారానికై కార్యాలయం ముందు ధర్నా...

## 58 జీఓ ను సవరించాలి..

**దామరచర్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిదీ మే 25 ...**

గత కొన్ని సంవత్సరాల నుండి విఓ ఏలు మహిళా సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరంతరం తమ వంతుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని విఓ ఏల దామరచర్ల మండలం నూతన అధ్యక్షులు పోకల రవికుమార్ అన్నారు. విఓ ఎల తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం దామరచర్ల మహిళ సమక్య కార్యాలయం ముందు వివిధ గ్రామాల విఓఏలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల విఓ ఏల దామాచర్ల మండలం నూతన అధ్యక్షులు పోకల రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విఓ ఎల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వాలన్నీ విఫలం చెందాయని ఆరోపించారు. 58 జీవోను సవరించి కనీస గౌరవ వేతనం 20,000 వేల కు పెంచాలని అన్నారు. అలాగే సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని అర్హులైన వారిని సిసిలుగా నియమించాలని డిమాండ్ చేశారు. విఓ ఏ లకు సామాజిక భద్రత తో పాటు ఆరోగ్య భీమా 20 లక్షలకు పెంచాలని ట్యాబ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఇకనైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రవికుమార్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సపవత్ కృష్ణవేణి అశోక్ నాగమణి భూక్య భాగ్య నగేష్ సంజీవరెడ్డి, నాగమణి, రమ్య, జగదీశ్వరి, అరుణ,తదితరులు పాల్గొన్నారు.



# పండ్లు ముద్దు – జంక్ ఫుడ్ వద్దు

**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మార్చ్ 25**

హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి పనాలిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో సెర్ప్ , మెప్మా మహిళలకు సంబంధించిన 25 నుండి 30-05-2026 వరకు నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చైర్మన్ గ్రామ సర్పంచ్ గుముడాల దీప్తిరఘురాం గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలాంత తల్లులు చిన్నారులకు. జంక్ ఫుడ్ కు – నో చెప్పడం నినాదంతో స్థానికంగా లభించే తక్కువ దరకు దొరికే కూరగాయలు, పండ్లు, పోషకాహారల గురించి అవగాహన కల్పిస్తూ వాటిని సక్రమంగా సద్వినియోగం వేయించుకొని మన యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించడం జరిగింది,అలాగే టేక్ హోమ్ రోషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికంగా తక్కువ దొరికిన ఆకుకూరలతో వంటకాలు చేయడం, తలలకు మరియు అంగన్వాడీలకు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రఘురాం గౌడ్, వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నరేందర్ గౌడ్, అంగన్వాడి టీచర్లు సుభద్ర, పద్మ, గోవిందమ్మ, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమమే ధ్యేయం

## మహబూబ్‌నగర్ అర్బన్‌లో పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ

**మహబూబ్ నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )మే 25**

మన తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ వానాకాలం – 2026 సీజన్ కొరకు 50% సబ్సిడీ (సగం ధరకే) పై పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించినారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో మహబూబ్నగర్ మేయర్ మమత శ్రీనివాస్,మరియు డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శేఖర్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. భూసారాన్ని పెంపొదించే , ఈ విత్తనాలను రైతులందరికి ప్రభుత్వం సబ్సిడీ పై సగం ధరకే అందిస్తోందని తెలియజేశారు. సబ్సిడీ పై రైతులకు జీలుగ విత్తనాల బస్తా (30 కిలోలు): అసలు ధర రూ. 2452.50/- (దీనిపై 50% రాయితీ ఉంటుంది)?జనుము విత్తనాల బస్తా (40 కిలోలు): అసలు ధర రూ. 3110.00/- (దీనిపై 50% రాయితీ ఉంటుంది)ఈ సందర్భంగా మేయర్ , డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా, రైతు బీమా, సబ్సిడీ పై వ్యవసాయ యంత్ర పరికరాలను, విత్తనాలను మరియు ఇతర ఎన్నో పథకాలను రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తోంది అని తెలియజేయడం జరిగింది. సబ్సిడీ పై పచ్చి రొట్టె ఎరువు విత్తనాలను ఇవ్వటం వలన రసాయన ఎరువుల ఖర్చు తగ్గించుకొని, భూసారాన్ని పెంచుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రీనివాసులు, ఏ ఇ ఓ లు నవీన్ మరియు సునీత, స్థానిక నాయకులు, మరియు మన ప్రాంత రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు

**చేగుంట మే 25 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట పట్టణ కేంద్రం లోని ఆగ్రోస్ 2 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సబ్సిడీ పచ్చిరొట్టె, జీలుగు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట, జీలుగ,విత్తనాలను పంపిణీ చేస్తుందన్నీ , దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం ఆన్ లైన్ ద్వారా నే విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, సంద్రుగు సతీష్, షాప్ యజమాని అల్లం శ్రీకాంత్ యాదవ్, ఊరడి యాదగిరి యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు





# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

## కొందుర్గు--పరిగి ప్రాజెక్టుతో మేలు జరుగుతుంది : పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి...రూ.587 కోట్ల నిధుల మంజూరుతో.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 25**




పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ.587 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ.. కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని, ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించేందుకు తమ నాయకులను కూడా ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గంలోని దాదాపు 600 చెరువులను నింపుకునే అవకాశం కలుగుతుందని,తద్వారా రైతులు ఎక్కువ పంటలు పండించగలరని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రాంతంలోని బోర్లలో నీటి మట్టం పెరిగి భూగర్భ జలాలు పైకి వస్తాయని అన్నారు. ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎవరికీ కూడా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రూ.587 కోట్ల నిధుల మంజూరుతో ప్రాంతీయ సాగునీటి అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని, రైతాంగానికి ఇది ఎంతో మేలు చేసే నిర్ణయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ కేతావత్ లక్ష్మీబాయి

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 25**

గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కేతావత్ లక్ష్మీబాయి అన్నారు. పరిగి మండలం సాలిపలబాట తండాలో సోమవారం 10 లక్షల నిధులతో నూతనంగా మంజులైన డ్వాక్రా మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ భవనం నిర్మిస్తే మహిళా సంఘాల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. భీమ్లు, నాయకులు సక్రియ నాయక్, రవి ,కిషన్ , దేవ్ సింగ్ , రమేష్ , శ్రీశాంత్ పాల్గొన్నారు.



# పరిగిలో 8వ రోజుకు చేరిన వివోఏల నిరవధిక సమ్మె

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 25**

తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఏ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 18వ తేదీ నుండి చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 8వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సోమవారం పరిగిలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వివో ఏలు మాట్లాడుతూ... తమకు 15 వేల రూపాయలు ఇవ్వడంతో పాటుగా సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వివో ఏ కుటుంబ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరితో వివోఏలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్లలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివో ఏల పరిగి అధ్యక్షులు యాదమ్మ, కుల్కచర్ల అధ్యక్షులు లక్ష్మీ, దోమ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పూడూరు మండల అధ్యక్షులు గోపాల్, చౌడాపూర్ అధ్యక్షులు రామకృష్ణ, వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , పరిగి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్, వివో ఏలు యాదయ్య, నర్సింలు, ప్రమీల, రాములమ్మ, కృష్ణ, అలవేలు మౌనిక, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి యజమానులు వాస్తవాలు తెలియజేయాలి

## పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పి. మాణిక్యం

## సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 25**

పరిగి మండలంలోని మిట్ట కోడూరు గ్రామంలో ఇన్యుమిరేటర్స్ డి చంద్రశేఖర్ , ఏ . కృష్ణయ్య, ఎన్. నర్సింలు ఇండ్ల గణన సెన్సెస్ 2027 కార్యక్రమాన్ని సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ పర్యవేక్షించారు. పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, మిట్టకోడూరు గ్రామ సర్పంచ్ పి.మాణిక్యంతో కలిసి మొదటి దశ ఇండ్ల గణన విషయంలో ఇంటి యజమానులు వాస్తవాలను , కుటుంబంలో ఉన్న వసతులను సౌకర్యాలను నిజా నిజాలను తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు . తెలంగాణలో జనగణన మొదటి దశ ఇండ్ల గణన కార్యక్రమము కింద ప్రతి ఇంటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు వివరాలు సేకరణ కార్యక్రమం ఈనెల 11వ తేదీన ప్రారంభమైనదని వచ్చే నెల 9వ తేదీతో ముగుస్తుందని సూపర్వైజర్ ఎండి ఉస్మాన్ అలీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళ సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ

**చిన్న శంకరంపేట మే 25,( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

చిన్న శంకరం పేట మండల పరిధిలోని చందంపేట గ్రామంలో సోమవారం సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ మహిళా సంఘ భవనాలకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రాములుసీసీలు. యశోద.రాజు గ్రామ మహిళా సంఘాల నాయకులు గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కరీంనగర్ లో మెడిఎడ్జ్ హెల్త్ కేర్ సమ్మిట్ 2026 లో పాల్గొన్న రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

కరీంనగర్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) మే 25

కరీంనగర్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య రంగంలో ఉపయోగిస్తున్న అత్యాధునిక వైద్య పరికరాలు, నూతన సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం పలువురు ప్రముఖ వైద్యులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు.వైద్య రంగంలో సాంకేతిక అభివృద్ధి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిగారు వైద్య బృందానికి వివరించారు.







## గుండాల గ్రామంలో విషాదం..

### దోమ బసప్ప మృతికి నివాళి తెలిపిన ప్రభాకర్ రెడ్డి

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 25

దోమ మండలంలోని గుండాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటయ్య తండ్రి దోమ బసప్ప ఆదివారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి ప్రభాకర్ రెడ్డి గుండాల గ్రామానికి చేరుకుని మాజీ ఎంపీటీసీ వెంకటయ్యను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి బాధలో తాను భాగస్వామినని తెలియజేస్తూ రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే దోమ బసప్ప ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు మరియు స్థానికులు పాల్గొని మృతునికి ఘన నివాళులు అర్పించారు.



## పచ్చి రొట్టె జిలుగు జనుము విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)మే 25

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతాంగం రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్టె ఎరువుల సాగుపై దృష్టి సారించాలని నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఈరోజు నిజాంపేట్ మండల పరిధిలోని భాచేపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్టె (జిలుగు, జనుము) విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూరాబోయే వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సాంప్రదాయ పద్ధతుల్లో పచ్చిరొట్టె ఎరువులైన జిలుగు, జనుము పంటలను సాగు చేసి, పూత దశలోనే వాటిని భూమిలో కలియదున్నడం వల్ల భూమికి అవసరమైన నత్రజని, సేంద్రీయ కర్బనం పుష్కలంగా లభిస్తాయని ఆయన వివరించారు. దీనివల్ల రసాయన ఎరువుల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, పంట దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుందని రైతులకు సూచించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను సకాలంలో అందిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని రైతులందరూ ఈ సబ్సిడీ విత్తనాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భాచేపల్లి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పరిగి మండలంలో ఘనంగా స్వేరోస్ విక్టరీ డే నిర్వహణ...

## 2కే రన్‌తో ప్రారంభమైన వేడుకలు....

పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 25

పరిగి మండలంలో స్వేరోస్ ఆధ్వర్యంలో విక్టరీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడం, ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవర చించడం, ఆత్మాభిమానంతో ఎదగాలనే సంకల్పాన్ని పెంపొం దించడం లక్ష్యంగా స్వేరోస్ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలు ఈసారి మరింత ఉత్సాహభరితంగా సాగాయి. "అక్షరం -- ఆరోగ్యం -- ఆత్మాభిమానం" అనే మూడు ప్రధాన అంశాలను కేంద్రంగా చేసుకుని పలు ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహించారు.

విక్టరీ డే సందర్భంగా ఉదయం మొదట భర్కత్‌పల్లి గ్రామంలో విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. అనంతరం వ్యాయామ కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. స్వేరోస్ విక్టరీ డే అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, అది అణగారిన వర్గాల పిల్లల విజయగాథకు ప్రతీక. పరాజిత వర్గాలకు చెందిన మాలవత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన రోజు గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి సుమారు 8,848 మీటర్ల ఎత్తులో ఉన్న ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం ద్వారా ఈ ఇద్దరు విద్యార్థులు సాధించిన విజయం తెలంగాణకు గర్వకారణమైంది.

చిన్న వయస్సులోనే అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన మాలవత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ విజయాలు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు అపారమైన స్ఫూర్తినిస్తున్నాయి. అవకాశం లభిస్తే బడుగు, బలహీన వర్గాల పిల్లలు కూడా ఆకాశమే హద్దుగా ఎదగగలరని వారు నిరూపించారు.

ఈ విజయాల వెనుక ఉన్న దూరదృష్టి గల నాయకత్వం డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో పలువురు కొనియాడారు. గురుకులాల సెక్రటరీగా పనిచేసిన సమయంలో విద్యార్థుల్లో ఉన్న




ప్రతిభను గుర్తించి, వారికి లక్ష్య నిర్దేశం చేసి, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించేలా మార్గనిర్దేశం చేశారు. ఐఐటీలు, నీట్, అశోక యూనివర్సిటీ, ఆగాఖాన్ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో అనేకమంది విద్యార్థులు సీట్లు సాధించేందుకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విక్టరీ డే సందర్భంగా పరిగి మండలంలో ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సన్మానం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

ఈ కార్యక్రమంలో 11 పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకున్నా పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని సూచించారు.

ఇతర ఉపాధ్యాయులు మాట్లాడుతూ లక్ష్యం, అంకితభావం, సమయస్ఫూర్తి అనే మూడు లక్షణాలు ఉంటేనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారు విద్యతో పాటు విలువలను అలవరచుకోవాలని సూచించారు.

ప్రధానోపాధ్యాయులు రమాపతి, శంకర్ మాట్లాడుతూ పరిగి మండలానికి వన్నెతెచ్చిన విద్యార్థులుగా మీరు నిలిచారని కొనియాడారు. మీ విజయాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

స్వేరోస్ సలహాదారులు అంతిగారి సురేందర్ మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది. విద్యార్థులు త్యాగాలకు సిద్ధపడి, కష్టపడి, నిబద్ధతతో చదివితే అత్యున్నత స్థానాలను అధిరోహించగలరు" అని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.


స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ "అక్షరం, ఆరోగ్యం, ఆత్మాభిమానం" అనే మూడు మూల సూత్రాలతో ప్రతి విద్యార్థి జీవించాలని సూచించారు. అవకాశాలు వచ్చినప్పుడు వాటిని అందిపుచ్చుకుని అందనంత ఎత్తులకు ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు టి.నరేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రావణ్, గట్టుపల్లి నర్సింలు, టీఎస్ యుటిఎఫ్ పరిగి మండల బాధ్యులు దశరథ్, టాపస్ మండల బాధ్యులు మధుసూదన్ రావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.వెంకటయ్య, చెలిమిల్ల కృష్ణ, బాపురం నర్సింలు, మంటి రాజేందర్, నవీన్, చందు, కృష్ణ, స్వేరోస్ బర్కత్ పల్లి గ్రామ అధ్యక్షులు అనిల్ మరియు బాబు, ఉపాధ్యాయులు అనిల్, రమేష్, బుచ్చయ్య, రాపోల్ ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాప్ చైర్మన్ రవినాయుడుకు ఘనంగా జన్మదిన వేడుకలు!

### - క్రీడారంగ అభివృద్ధికి ఆయన సేవలు అభినందనీయం: డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

### - తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిసిన జగదీశ్వరి -విజయ్ నాయక్ దంపతులు





పోలవరం, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతిలోని తిమ్మనాయుడుపాలెంలో ఉన్న చైర్మన్ కార్యాలయంలో రవి నాయుడును ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆమె భర్త విజయ్ నాయక్ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రవి నాయుడు పూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి దంపతులు మాట్లాడుతూ.. అనిమిని రవి నాయుడు నాయకత్వంలో రాష్ట్ర క్రీడారంగం సరికొత్త పుంతలు తొక్కుతోందని కొనియాడారు. యువ క్రీడాకారుల అభివృద్ధికి, వారికి సరైన వేదికలు కల్పించడానికి 'శాప్' తీసుకుంటున్న నిర్ణయాలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, యువతకు మరింత ప్రోత్సాహం అందిస్తూ ఏపీ క్రీడారంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలని వారు అభిలషించారు. అలాగే "రవి నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నాం." అని కొవ్వాసు జగదీశ్వరి, డైరెక్టర్, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో క్రీడా శాఖ ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప్పటి వెంకట్రావు, చిన్నబాబు, మూడే కృష్ణ నాయక్‌తో పాటు పలువురు ప్రముఖులు, అభిమానులు ఉన్నారు. కార్యాలయం అంతా పండగ వాతావరణాన్ని తలపించింది.

## లారీల సమస్యతో ధాన్యం తరలింపులో ఆలస్యం

### తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొంటుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడి

హైదరాబాద్,మే25 (నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్రంలో పండిన ధాన్యమంతా ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. లారీల కొరత వల్ల ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'లారీల కొరత సమస్యను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇసుక లారీలు, ట్రాక్టర్లను కూడా ధాన్యం తరలింపు కోసం వాడుతున్నాం. ఈలోపు వర్షం పడి ధాన్యం తడిసినా.. ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ధాన్యం తడిసి రంగు మారినా.. కొనుగోలు చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్, భాజపా నాటకాలు ఆడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల టన్నులనే కొనుగోలు చేస్తామని చెప్పింది. ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడే హక్కు భాజపా నేతలకు లేదు. రాష్ట్రంలో కోటి టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చింది. కేంద్రం మాత్రం 52 లక్షల టన్నులకు మాత్రమే మద్దతు ధర చెల్లిస్తామని చెప్పింది. రాష్ట్రంలో మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని భాజపా నేతలు కేంద్రానికి చెప్పాలి. కేంద్రం కొనకపోయినా.. మొత్తం ధాన్యాన్ని రాష్ట్రం కొనుగోలు చేస్తోంది. కేంద్రం మద్దతు ధర ఇవ్వకపోయినా మరో 70 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తోంది.చేస్తోంది' అని ఆది శ్రీనివాస్ విమర్శించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజాప్రభుత్వం లక్ష్యం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి








– ఒకే రోజు, ఏకకాలంలో 8వేల ఇందిరాగాంధీ స్త్రీ శక్తి భవనాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు

– ఆదిలాబాదు జిల్లా పరిషత్ సమావేశ మందిరం నుండి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అధికారులు

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాల్లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు గ్రామ సంఘ భవనాల (ఇందిరాగాంధీ స్త్రీ శక్తి భవనాలు) భూమి పూజ కార్యక్రమాన్ని సీఎం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు డి.అనసూయ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్ధిల్లా శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి 8వేల ఇందిరాగాంధీ స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపనలు చేయడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ భవనాలు మహిళా సంఘాల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు. రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.60,470 కోట్ల రుణాలు అందించామని, దీని ద్వారా సుమారు 5 లక్షల మంది మహిళలు వ్యాపారవేత్తలుగా మారారని సీఎం వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, వారిని బస్సుల యజమానులుగా కూడా తీర్చిదిద్దామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, రైస్ మిల్లులు, గోదాములు, మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.

హైదరాబాద్ నుండి సీఎం నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఇతర జిల్లా అధికారులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళా సంఘాల బలోపేతానికి, వారి ఆర్థికాభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సూచించిన విధంగా మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లో పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు అధికారులు, వివిధ మండలాల మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వేరో విక్టరీ డే ఘనంగా నిర్వహించిన స్వేరో నాయకులు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 25 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని త్రిశూల్ గుట్టపై స్వేరో జిల్లా నాయకులు, స్వేరో సర్కిల్ విద్యార్థులు కలిసి స్వేరో విక్టరీ డే ను ఘనంగా నిర్వహించారు. కోసిని గ్రామం నుండి స్వేరో జెండాలతో జై స్వేరో నినాదాలతో ఊరేగింపుగా గుట్టపైకి చేరుకుని విక్టరీ డే వేడుకలను నిర్వహించారు. మన సుప్రీం స్వేరో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ భావజాలం నుండి ఉద్భవించినదే స్వేరో నెట్‌వర్క్. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, అనేక పుస్తకాలు చదివి అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, విద్యారంగంలో దేశానికి ఒక కొత్త దిశను చూపించిన జ్ఞానయోధుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అని నాయకులు కొనియాడారు. చదువుకు నోచుకోని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి ప్రతిభను గుర్తించి శిక్షణ ఇచ్చి అనేక మందిని ప్రతిభావంతులుగా, సాహసవంతులుగా, ధైర్యవంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు. విద్య గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. దీనిలో భాగంగానే మలావత్ పూర్ణ మరియు ఆనంద్ కుమార్లకు శిక్షణ ఇచ్చి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేలా చేసిన ఘనత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు చెందుతుందని తెలిపారు. ఆ విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం స్వేరో విక్టరీ డేను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే తరాలను జ్ఞానవంతులుగా, ధైర్యవంతులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దుతూ కొత్త నవసమాజ నిర్మాణ దిశగా ప్రతి ఒక్కరూ స్వేరోలుగా జీవించాలని ఆసిఫాబాద్ జిల్లా స్వేరో అధ్యక్షుడు డోంగ్రే సురేష్ పిలుపునిచ్చారు. అనంతరం స్వేరో పది ఆజ్ఞలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత పిల్లలకు అరటిపండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వేరో అధ్యక్షుడు డోంగ్రే సురేష్, ఉపాధ్యక్షుడు మహేందర్, కోసిని సర్పంచ్ వాసాకే హనుమంతు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సాయికృష్ణ, సోషల్ మీడియా జగన్ మరియు పెద్ద సంఖ్యలో స్వేరో విద్యార్థులు పాల్గొన్నారు.



# మహబూబ్నగర్ జిల్లా ను నేల రహిత జిల్లాగా మారుస్తాం..

## - సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు.





**దేవరకద్ర మే 25 నేషనలిస్ట్ వాయిస్**



మహబూబ్నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తామని సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు అన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి,ఐపీస్ ఆదేశాల మేరకు దేవరకద్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని జీనుగురాల గ్రామంలో సోమవారం రాత్రిబురాన్ సాబ్ ఉర్సు ఉత్సవాల్లో ప్రజాభద్రత పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించ బడింది. సురక్ష పోలీసు కళాబృందం, షీటీం, అహటు టీమ్ మూడు బృందాలు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాల లోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు. పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" చట్టపరంగా జీవించే వారు భయపడాల్సిన అవసరం లేదు. వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం. అలాంటి అసాంఘిక శక్తులను కట్టడి చేయడంలో పోలీసులు అహర్నిశలు పనిచేస్తూనే ఉన్నారు.

రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారు ఇది జీవితాంతం మచ్చ వారికే కాదు వారి తదనంతరం వారసులకు కూడా కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది." అలాంటి వారికి ఇంటా బయట కనీస మర్యాదలు విలువలు లేకుండా పోతాయి. మహిళల పట్ల గౌరవం తప్పనిసరి వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి."ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామోహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు. మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది. 8712659365లేదా 8712680066సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు. బాధిత బాలికలకు మహిళలకు భరోసా, సఖీ సెంటర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పిస్తున్నాము. సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి. ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 సంప్రదించి సహాయం పొందండి అన్నారు.డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట ఇవి జీవితాలను నాశనం చేస్తాయి."

డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల తయారీ సరఫరా వినియోగం ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము. రోడ్డు భద్రత పాటించాలి మద్యం సేవించి వాహనాలు నడపకండి."యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ డి.జానికి ఐపీస్ సంకల్పాన్ని వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడ తాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. సురక్ష పోలీసు కళా బృందం,అహటు , షీ టీమ్ సభ్యులు ఆట పాట మాటలతో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మ ఉప సర్పంచ్ నరహరి, దేవరకద్ర పోలీస్ స్టేషన్ నుండి శ్రీనివాస్ హెచ్ సీ వారి సిబ్బంది. ఏఎస్ఐ జయరాణి షీ టిమ్ , ఏఎస్ఐ సక్రిబాయిఅహటు టిమ్ , వరప్రసాద్ పీసీ సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు హెచ్ , డి .జగదీష్ పీసీ , బాలరాజు గ్రామ పెద్దలు, యువకులు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన

## - సామాన్యుడి నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలు పెంచుతోంది.డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 25(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై అదనపు భారం మోపడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఇంధన ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, సరుకు రవాణా ఖర్చులు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తూ సాధారణ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# వన మహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకు దిశా నిర్దేశం

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు వన మహోత్సవం కార్య క్రమంలో భాగంగా మొక్కలు నాటేందు కు ఏర్పాట్లను సిద్ధం చేయాల ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ అధికారులతో వచ్చే జూన్ నెలలో వనమహోత్స వ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 18 లక్షల కు పైగా మొక్కలు నాటే లక్ష్యం ఉన్నట్లు తెలిపారు. ముందస్తుగానే మొక్కలు నాటేందుకు ఫిట్టింగ్ చేసి ఉంచాలన్నారు. డి ఆర్ డి ఓ లక్ష్యం 6 లక్షలు గా ఉందని తెలిపారు. మొక్కలు నాటే ప్రాంతాలను ఎంపిక చేయాల ని అధికారులకు సూచించారు. సంబ ంధిత శాఖలు నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నా రు. మొక్కలు నాటిన అనంతరం జియో ట్యాగింగ్ చేయాలన్నారు. మొక్కలు నాటే ప్రాంతాన్ని కూడా వెబ్ సైట్ లో నమోదు చేయాలన్నారు. మొక్కలు



నాటే ప్రాంతాలను ముందస్తు గా అధికారులు ఎంపిక చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అటవీ శాఖ అధికారి బి. నిఖిత మాట్లాడుతూ వన మహోత్సవం కార్య క్రమంలో భాగంగా జిల్లాకు ఈ సంవత్సరం 18 లక్షల 17 వేల 400 మొక్కలు నాటే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, డీఆర్డీ వో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంచ్ ప్రభాకర్ కే... పంచ్ ఇచ్చిన కోనా శ్రీనివాసరావు

### - ప్రభాకర్ తీరు మార్చుకో... లేకపోతే నీ నాలుక తెగుద్ది అంటూ ఘాటు వ్యాఖ్యలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, మే 25 (నేషనలిస్ట్ వాయిస్)**



ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పై ఇతర దేశాల్లో దాక్కుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, నువ్వు మగాడివైతే ఆంధ్రాకొచ్చి మాట్లాడాలంటూ ప్రభాకర్ రెడ్డి (అలియాస్ పంచ్ ప్రభాకర్)కి సవాల్ విసిరారు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు. ఎక్కడో అమెరికాలో దాక్కుని కుక్కలా మొరగడం, సంస్కారం మరచి వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని, మాజీ మంత్రిపైన, జాతిపైన ఇష్టానుసారం అవాస్తవాలు మాట్లాడితే నాలుక తెగ్గోస్తామంటూ పంచ్ ప్రభాకర్ కు పంచ్ ఇస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు కోనా శ్రీనివాసరావు. ఆర్యవైశ్యులు దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, అలా సేవ చేసే వారిని సైతం కులం పేరుతో దూషించటం, కులాల మధ్య చిచ్చు పెట్టడం సబబు కాదని హితవుపలికారు. ఇప్పటికే సిబిఐ నిన్ను పట్టుకునే పనిలో నిమగ్నమై ఉందని, నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊసలు లెక్క పెట్టాల్సిందేనని హెచ్చరించారు. ప్రభాకర్ రెడ్డి నీ స్వలాభం కోసం ఆడవారిని సైతం వదలడం లేదు, వ్యక్తుల శరీర అవయవాలను వ్యంగ్యంగా పోలుస్తూ మాట్లాడావు. మీసాలు లేని నీవు రోషపు మాటలు మాట్లాడుతున్నావ్. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఆంధ్రాకొచ్చి ఇవే మాటలు మాట్లాడి సురక్షంగా ఉంటే నువ్వు మగాడువని గుర్తిస్తామని చెప్పారు. నువ్వు జాతి గురించి చేసే వ్యాఖ్యలు మీ పార్టీ కూడా నిన్ను సమర్థించదని, నీలాంటి వాళ్ల వల్ల పార్టీకి కూడా చెడ్డ పేరు వస్తుందని, ఇప్పటికైనా

# శ్రామికుల సంక్షేమం కోసం జీవితాంతం పాటుపడిన ఘనత కపర్థిదే

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 25 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐటియుసి మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మందలపర్తి వెంకట నారాయణ కపర్ది 45వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ సమీపంలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఏఐటీయూసీ ఏరియా కౌన్సిల్ ప్రెసిడెంట్ ఓ.వి.రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1943లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సంఘటితం చేయడం ద్వారా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన కపర్తి తన జీవితాంతం శ్రామిక వర్గ సంక్షేమం కోసమే పాటుపడ్డారని ప్రశంసించారు. ముందుగా కపర్తికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, నాయకులు ఎన్.వర్మ రాజు, ఎన్. నాగలక్ష్మి, వి.మేరి, డి.రాము, కె.దానమ్మ, అనుబంధ సంఘాల నాయకులు చోడగిరి వెంకటరమణ, బుచ్చిబాబు, గౌరగాజు శివ, నరసింహులు, ఆర్‌టిసి



ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శైలేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పడాల శ్రీనివాస్, పి. ఆదినారాయణ, హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ జయరాజు, గోడౌన్స్ నుండి తాడేపల్లి వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడికొండ శ్రీనివాసు, కాటం రాజు, ముత్యం, ఎం. రామకృష్ణ, అంజి, శివశంకర్, వీరవెంకటలక్ష్మి, కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ..

**దేవరకద్ర మే 25 నేషనలిస్ట్ వాయిస్**

నియోజకవర్గంలో కౌకుంట్ల మండల పరిధిలో ఇస్రంపల్లి గ్రామానికి చెందిన కుర్వ సాయి కుమార్ కి దివ్యాంగుల (ట్రై) సైకిల్ గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణయ్య ,ఉపసర్పంచ్ సలాం, కుర్వ చంద్రయ్య, కుర్వ కథలు, తిరుపతయ్య తో కలిసి కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాది రెడ్డి రాఘవేందర్ రెడ్డి, సోమవారము పంపిణీ చేశారు.దివ్యాంగుల టట్రైఊ సైకిల్ ఇచ్చినందుకు కుర్వ సాయి కుమార్ కుటుంబ సభ్యులు కుర్వ చంద్రయ్య ,మాట్లాడుతూఎమ్మెల్యే కి, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాది రెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాది రెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ.వికలాంగుల సంక్షేమం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం, వారికి అవసరమైన సదుపాయాలను అందించడం ద్వారా స్వలంబన సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ఈ పరికరాలు వికలాంగుల రోజువారి జీవితాన్ని సులభతరం చేస్తాయని, వారి జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని రాఘవేందర్ రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ లో ప్రత్యేక నాకాబంది నిర్వహించిన పోలీసులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, హనుమకొండ ఏసిపి పి. నరసింహారావు ఆధ్వర్యం లో హనుమకొండ హంటర్ రోడ్డులోని ఖమ్మం రోడ్ బైపాస్ బ్రిడ్జి వద్ద ప్రత్యేక నాకాబంది నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సుబేదారి ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనాల పై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే వాహనాలలో ప్రయాణిస్తున్న అనుమానా స్పద వ్యక్తులను వాహనాల ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ అనుమానాస్పద కదలికల ను అరికట్టే లక్ష్యంతో ఈ నాకాబంది నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాల ను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.ఈ తనిఖీలలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# వాహన తనిఖీలు నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

నేరాల నియంత్రణతో పాటు, పాత నేరస్తులను గుర్తించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన నాకాబంది తనిఖీ ల్లో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తనిఖీల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజీపేట కడిపికొండ, భట్టుపల్లి ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేయడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు సైతం నిర్వహించారు.





# వడదెబ్బతో వ్యక్తి మృతి వేములపల్లిలో విషాదం

**కంచికచర్ల, మే 25 (నేషనలిస్ట్ వాయిస్):**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మండలంలో భానుడి భగభగలకు ఓ వ్యక్తి బలయ్యాడు. గ్రామానికి చెందిన నల్లపు. పున్నయ్య అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిన్న ఎండ తీవ్రత విపరీతంగా ఉండటంతో పున్నయ్య ఇంట్లోనే పడుకున్నాడు. అయితే, తీవ్రమైన ఉక్కపోత, వేడిగాలుల కారణంగా ఆయన వడదెబ్బకు గురయ్యాడు. ఎంతసేపటికీ లేవకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి పరిశీలించగా, పున్నయ్య అప్పటికే చనిపోయి ఉన్నాడు. కొడుకు విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ తల్లి కన్నీరుమున్నీరైంది. ఒక్కసారిగా గుండెపగిలేలా రోదిస్తూ అక్కడే కుప్పకూలిపోయింది. ఈ హృదయవిదారక ఘటనతో ఇంటి పక్కన ఉన్న కుటుంబ సభ్యులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు, తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ ఘోర ప్రమాదంపై గ్రామస్థులు వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కంచికచర్ల మండల తహసీల్దార్ (ఎమ్మార్వో), ఆర్ఐ, వీఆర్వో, వీఆర్ఏలు తక్షణమే స్పందించారు. అలాగే "బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి అందాల్సిన వడదెబ్బ మరణాల భీమా పరిహారాన్ని వెంటనే దక్కేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకు సంబంధించిన నివేదికలను త్వరితగతిన ప్రభుత్వానికి పంపుతాం" అని ఎమ్మార్వో మీడియా సమక్షంలో హామీ ఇచ్చారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పున్నయ్య మృతితో వేములపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మృతదేహాన్ని పరిశీలించిన ఆత్రం సుగుణక్క

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 25 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం పులికుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జాడి బాబురావు మృతి చెందడం పట్ల డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి చేరుకున్న సుగుణక్క మృతదేహాన్ని పరిశీలించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది సమాజానికి అందిస్తున్న సేవలు మరువలేనివని సుగుణక్క పేర్కొన్నారు.సుగుణక్క వెంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు తరిఖ్, న్యాయవాది శ్యామ్ కుమార్,తదితరులు ఉన్నారు.





# క్లాక్‌టవర్‌లో ఓ కిరాణా గోదాముకు అగ్నిప్రమాదం...

## - భారీ గాలులతో చెలరేగిన మంటలు..

**దేవరకద్ర మే 25 నేషనలిస్ట్ వాయిస్**

మహబూబ్‌నగర్ పట్టణంలోని క్లాక్‌టవర్ ప్రాంతంలో సోమవారం రాత్రి నయీం కిరాణా దుకాణానికి చెందిన గోదాములో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించి భారీ ఆస్తినష్టం జరిగింది. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, పక్కనే చెత్తను కాలుస్తుండగా భారీ గాలుల ప్రభావంతో ఎగిసిన నిప్పురవ్వలు షాప్‌లో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ గ్లాసులపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మరోవైపు షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. క్షణాల్లోనే మంటలు గోదామంతా వ్యాపించడంతో లోపల ఉన్న సరుకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని స్థానికుల సహకారంతో గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం వార్తతో పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకోవడంతో క్లాక్‌టవర్ ప్రాంతంలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.





# అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఇంటికి చేరుకున్న వడ్డి రఘురాం

## - రఘురాం నాయుడికి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ వైసీపీ శ్రేణులు





**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 25 (నేషనలిస్ట్ వాయిస్)**

నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురాం నాయుడు అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్థానిక సవిత్రుపేటలోని ఆయన నివాసానికి సోమవారం చేరుకున్నారు. రఘురాం నాయుడు పెద్ద కుమారుడైన కృష్ణ కౌశిక్ అమెరికాలోని టెక్సస్ యూనివర్సిటీలో (ఎంఎస్) మాస్టర్ పూర్తి చేసారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ నెల 5న రఘురాం వారి సతీమణితో కలసి అమెరికా వెళ్లారు. అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఇంటికి చేరుకున్న వడ్డీ రఘురాం నాయుడిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయటంతోపాటు పుష్పగుచ్ఛం, సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ తనపై ప్రేమానురాగాలు, ఆప్యాయతలు కురిపిస్తున్న వైఎస్ఆర్ సీపి నాయకులను, కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలబడతానని తెలిపారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడటమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తూ, పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర మంత్రి రేసులో గోడం నాగేష్ ఆదిలాబాద్‌కు ఢిల్లీ దారులు తెరుచుకుంటున్నాయా?











**ఆదిలాబాద్ జిల్లా మే 25 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రాజకీయాల్లో ఆదిలాబాద్ జిల్లా మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ పేరు ఇప్పుడు కేంద్ర మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చల ప్రకారం, గిరిజన వర్గానికి చెందిన అనుభవజ్ఞుడైన నాయకుడిగా, పార్టీ పట్ల విధేయతతో పనిచేసిన నేతగా ఆయనకు అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### గ్రామీణ స్థాయి నుంచి జాతీయ రాజకీయాల వరకూ

ఆదిలాబాద్ గిరిజన ప్రాంతాల నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గోడం నాగేష్, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై చురుకుగా స్పందించిన ఆయన, తర్వాత గిరిజన హక్కులు, అడవి భూముల సమస్యలు, సాగునీటి అవసరాలు, ఉపాధి అవకాశాల కోసం నిరంతరం పోరాడారు.

పార్లమెంట్‌లో పలుమార్లు ఆదిలాబాద్ ప్రాంత సమస్యలను ప్రస్తావించడం, కేంద్ర పథకాల సాధనలో చురుకైన పాత్ర పోషించడం వల్ల పార్టీ అధిష్టానం దృష్టిలో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడిందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

### గిరిజన సమీకరణాల్లో కీలక నాయకత్వం

దేశ రాజకీయాల్లో గిరిజన వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతున్న వేళ, గోడం నాగేష్ పేరు మంత్రి పదవికి పరిశీలనలోకి రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ గిరిజన ఎవర్శీలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి కీలకమని భావిస్తున్నారు.

కేంద్రంలో గిరిజన వర్గాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆలోచన కొనసాగుతున్న నేపథ్యంలో, ఆదిలాబాద్ వంటి వెనుకబడిన ప్రాంతానికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఆదిలాబాద్ ప్రజల్లో పెరుగుతున్న ఆశలు

గోడం నాగేష్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభిస్తే ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రహదారులు, ఆరోగ్య సేవలు, సాగునీటి ప్రాజెక్టులు, అడవి గ్రామాలకు మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా సంస్థల అభివృద్ధి వంటి అంశాల్లో కేంద్ర నిధులు మరింతగా వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

### ఢిల్లీలో రాజకీయ చర్చలు జోరు

రాష్ట్రానికి ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు, పార్లమెంటరీ అనుభవం, పార్టీ విధేయత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే గోడం నాగేష్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గిరిజన వర్గాల్లో పార్టీకి బలమైన సందేశం వెళ్లేలా ఈ నిర్ణయం ఉండవచ్చని చెబుతున్నారు.

అయితే అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ పేర్లు రాజకీయ చర్చలుగానే పరిగణించాల్సి ఉంటుందని పరిశీలకులు అంటున్నారు. అయినప్పటికీ ఆదిలాబాద్ నుంచి కేంద్ర కేబినెట్‌లో ప్రాతినిధ్యం రావొచ్చన్న ఆశ జిల్లా ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

### తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలా?

గోడం నాగేష్‌కు కేంద్ర మంత్రి పదవి దక్కితే ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గిరిజన వర్గాల్లో ఆయన ప్రభావం మరింత పెరగడంతో పాటు, రాష్ట్ర రాజకీయాల్లో ఆదిలాబాద్ ప్రాధాన్యం కూడా పెరిగే అవకాశముందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికే ఢిల్లీ రాజకీయాల్లో తెలంగాణకు చెందిన పలువురు నేతల పేర్లు వినిపిస్తున్న తరుణంలో, గోడం నాగేష్ పేరు ముందుకు రావడం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 25**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం నల్గొండ జిల్లా చండూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన గొల్లూరు రాకేష్ 15000 రూపాయలు,నేర్లకశీటి అరవింద్ 30000 రూపాయలు,నేర్లకంటి శివ 29500 రూపాయలు,జిల్లా గణేష్ 30000 రూపాయలు, మేక అనంత రెడ్డి 15000 రూపాయలు,గంట యాదయ్య 60000 రూపాయలు,కాటం మల్లయ్య 60000 రూపాయల చెక్ లను లబ్దిదారులకు చామలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాచమల్ల మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెకోల రామేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్ సగర, కాటం రవి గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి గుండెల ప్రతాప్,సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లూరి వెంకటేశం,యల్దండ విష్ణు వర్ధన్ రెడ్డి,మేక శ్రీనివాస్ రెడ్డి, నేర్లకంటి రవి,కాటం యాదయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మర్రిగూడెం మండలం మే 25**

నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం కొట్టాల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ జనగాం నర్సమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ పాక జ్యోతి గ్రామ ప్రజలు,యువకులు మహిళలు పాల్గొనడం జరిగింది.



# ముున్సిపల్ ఆఫీసులో మహిళా వారోత్సవాలు ముున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు

**హుజరాబాద్ మే 25 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

హుజరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ల చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఈ వారోత్సవాల్లో భాగంగా నూతన మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరా మహిళా శక్తి లోన్ మేళా, ఉద్యమి రిజిస్ట్రేషన్, పీఎంఎఫ్ఎంఈ వంటి కార్యక్రమాలను చేపట్టారు. వీటితో పాటు ఏఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ జనరల్ బాడీ సమావేశాన్ని కూడా నిర్వహించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా డిపార్ట్‌మెంట్ అధికారులు, మహిళా సంఘాల సభ్యురాళ్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యా సంస్థ, కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రైవేటు విద్యా సంస్థలు, కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా పుట్టు కొచ్చుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రైవేటు విద్యాసంస్థలు. కార్పొరేటర్ విద్యా సంస్థలను నియంత్రించాలని. అనుమతి లేని ప్రైవేట్ విద్య సంస్థలు. కార్పొరేట్ విద్యా సంస్థలను సీజ్ చేయాలిని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాను కోట్లాది రూపాయలుతో వ్యాపారం చేయుచున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలపై. కార్పొరేట్ విద్య సంస్థలపై ఒక ప్రత్యేక అధికారిని నియమించి విచారణ జయించి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు దోచుకుంటున్న ప్రైవేటు కొన్ని విద్యా సంస్థలపై. కార్పొరేట్ విద్య సంస్థలపై చట్టమైన చర్యలు తీసుకొని మోసపూరిత చట్టం కింద క్రిమినల్ కేసు నమోదు చేసి. యజమానులపై కఠినంగా వ్యవహరించి జైలుకు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేసి విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడబోమని హెచ్చరించారు...




# పచ్చిరొట్ట సాగుతో భూసారం పెంపు

- రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ
- రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు!
- ప్రతిపక్షాలు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్ మే-25 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వం రైతులకు యాభై శాతం రాయితీపై జనుము, జీలుగ విత్తనాలను స్థానిక నాయకులతో కలిసి రైతులకు పంపిణి చేసిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముందుగా సింగిల్ విండో చైర్మన్ అధికారులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ప్రభుత్వ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంటభూముల సారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువుల వినియోగమే మేలు అని, ఇందుకోసమే తమ ప్రభుత్వం రైతులకు జీలుగ విత్తనాలను యాభై శాతం రాయితీ పై అందిస్తోందని అలాగే విత్తనాలు నాటి ఏపుగా పెరిగిన పైరును భూమిలో కలియదు దున్నితే భూసారం పెరుగుతుందన్నారు.రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి తగ్గి దిగుబడి ఎక్కువగా రావడం వల్ల రైతులు ఎక్కువ లాభాలు పొంద వచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి రైతుల ధాన్యంలో కోతలు పెట్టి నట్టేటముంచిన వారే నీతులు పలుకుతున్నారని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వారి ధాన్యం కొనుగోలు క్వింటలకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వనీదేనని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో కటింగ్ లేకుండా అన్నదాతలకు అండగా ఉంటున్నామన్నారు. తడిసిన రంగు మారిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఎవ్వరూ వరి కొయ్యలను కాల్చకూడదని కోరారు. వరి కొయ్యలను కాల్చడం ద్వారా భూసారం తగ్గిపోతుందని, అగ్ని ప్రమాదాలకు గురవ్వడం జరుగుతుందని దానిని మానుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్, బిరుదు రాధాకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, మోబిన్, అమిరి శెట్టి తిరుపతి,సీఈవో బూరుగు సంతోష్, సంఘ సిబ్బంది ఆరెపల్లి రాజు, శ్యామ్, కుమార్,



నాగరాజు,డైరెక్టర్ లు కౌన్సిలర్ లు వ్యవసాయ శాఖ అధికారులు పైడితల్లి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని, రాష్ట్ర బృందం

కేటీపీఎస్ పాత స్టేషన్ల స్థానంలో కొత్తగా 2/800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మించాలి

కిన్నెరసాని పర్యాటక రంగ అభివృద్ధికి, బడ్జెట్ హోటల్ పనులకు నిధులు మంజూరు చేయాలి

ముర్రేడు వాగు రక్షణ గోడ నిర్మాణానికి, సీతారామ ప్రాజెక్ట్ కాలువల పొడిగింపునకు బడ్జెట్ కేటాయించాలి

నియోజకవర్గానికి సమగ్ర క్రీడా స్టేడియం, మహిళల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలి

కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పాల్వంచ సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 25.**

కొత్తగూడెం కొత్తగూడెం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సోమవారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూనంనేని సాంబశివరావు నేతృత్వంలోని సిపిఐ రాష్ట్ర ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలు, అభివృద్ధి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీపీఎస్ పాత ఎ, బి, సి స్టేషన్ల స్థానంలో కొత్తగా 800 మెగావాట్ల రెండు విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించాలని, కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు కొత్త ఆర్టీసీ బస్ స్టాండ్ భవనాలను మంజూరు కోరామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీని "కొత్తగూడెంపాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్"గా మార్చాలని కోరామని, కిన్నెరసాని ప్రాజెక్ట్ పర్యాటక అభివృద్ధికి, హరిత రిసార్ట్, బడ్జెట్ హోటల్ ముగింపు పనులకు అదనపు నిధులు ఇవ్వాలన్నారు. ముర్రేడు వాగు రీన్‌ఫోర్స్ సాయిల్ వాల్ నిర్మాణానికి ₹0.50 కోట్లు, సింగభూపాలెం, చింతల చెరువు ఆధునీకరణకు నిధులు



క్లియర్ చేయాలని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంపిణీ కాలువల డిజైన్ మార్చాలని కోరారు. విద్యా, క్రీడారంగాల కోసం 20 ఎకరాల్లో సమగ్ర క్రీడా స్టేడియం, మహిళల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ పనులకు ₹160 లక్షలు, గిరిజన మహిళా డిగ్రీ కాలేజీ భవనానికి ₹0 కోట్లు మంజూరు చేయాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణానికి ₹25 కోట్లు, సుజాతనగర్ జూనియర్ కాలేజీ, కొత్త ఐటీఐలలో సిబ్బందిని కేటాయించాలన్నారు. వైద్య సేవల్లో భాగంగా పాల్వంచ సీహెచ్‌సీని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని, జీజీహెచ్ కొత్తగూడెంలో కాత్ ల్యాబ్, ఎంఆర్ఐ స్కాన్ సౌకర్యాలు కల్పించి, పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రిని



ఏర్పాటు చేయాలన్నారు. జీవో నెం.76 కింద ఇళ్ల క్రమబద్ధీకరణ, పెండింగ్ పోడు భూముల పట్టాల సమస్యను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను విడుదల చేయాలని కోరారు. కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలని, పాస్‌పోర్ట్ ఆఫీస్, మైలారం రాగి గని పునఃప్రారంభం, పాండురంగాపురం-భద్రాచలం రైల్వే లైన్ సాధన, డీఎంఎఫ్ టీ నిధుల విడుదల అత్యంత అవసరమన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి, ఎంఆర్ఓ, జెడ్పీ, ఎంపీడీఓ శాశ్వత కార్యాలయ భవనాలకు నిధులు ఇవ్వాలని కోరారు. చివరగా నియోజకవర్గంలోని కొత్తగూడెం, పాల్వంచ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తాము అందించిన వినతిపత్రంలో అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు.




# లక్కీ ఛార్మ్ త్రిష ముగ్గురు హీరోలకు బ్లాక్ బస్టర్లు



సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర


కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కంగనా



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.




# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం

## అదనపు ఆకర్షణ రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం

హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు.రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.



# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళనరంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060., RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656